# 108. (202)

## “నా రక్షణ కర్తయైన నా దేవుని యందు నేను సంతోషించెదను”

## హబక్కూకు 3:18

పల్లవి:స్తోత్రించి కీర్తించెదము హల్లెలూయ స్తుతి – చెల్లించి యుల్లసింతుము హల్లెలూయ

అ॥ప॥ గడిచిన కాలమెల్ల – కంటిపాపవలె కాచెను ప్రభువు మమ్ము హల్లెలూయ – ప్రభున్

1. పాపమును బాపినాడు హల్లెలూయ మన శాపమును మాపినాడు హల్లెలూయ
కన్నతల్లివలెనె – కనికరించెను మమ్ము యెన్న తరమా ప్రేమ హల్లెలూయ – ప్రభున్ ॥స్తోత్రించి॥

2. తల్లియైన మరచినను హల్లెలూయ – తాను ఎన్నడైన మరచిపోడు హల్లెలూయ
ఎల్లయీవుల నిచ్చి – యుల్లాస మొసగును కొల్లగ మనల కోరి హల్లెలూయ – ప్రభున్ ॥స్తోత్రించి॥

3. శోధన కాలములందు హల్లెలూయ – మన వేదన కాలములందు హల్లెలూయ
నాధుడు యేసు మన చెంతనుండ నిల చింత లేమియురావు హల్లెలూయ – ప్రభున్ ॥స్తోత్రించి॥

4. ఘోర తుఫాను లెన్నెన్నో హల్లెలూయ – బహు ఘోరముగ లేచినను హల్లెలూయ
దోనెయందున్న యేసు – దివ్యముగను లేచి ధాటిగా వాటి నణచు హల్లెలూయ ప్రభున్ ॥సోత్రించి॥

5. సర్వలోకమునందున హల్లెలూయ – నన్ను సాక్షిగ నుంచెను యేసు హల్లెలూయ
చేరిన వారినెల్ల కోరి ప్రేమించు నేసు చేర్చును కౌగిటిలో హల్లెలూయ – ప్రభున్ ॥స్తోత్రించి॥